సైదులు (ఫైల్)

పెళ్లయిన మూడు నెలలకే..

గుండెపోటుతో యువరైతు మృతి

బయ్యారం, జూలై 19: పెళ్లయి మూడు నెలలు గడవక ముందే ఓ యువరైతు మృతిచెందిన ఘటన శుక్రవారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెంకట్రాంపురానికి చెందిన యువరైతు గుగులోత్ సైదులు(36) కొన్ని రోజులుగా జ్వరం రావటంతో చికిత్సపొందాడు. గురువారం వ్యవసాయ పనులకు వెళ్లాడు. శుక్రవారం తెల్లవారుజామున ఒక్కసారిగా ఛాతిలో నొప్పి వస్తోందని చెప్పడంతో కుటుంబ సభ్యులు మహబూబాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అతడికి ఏప్రిల్ 21న వివాహం జరిగింది. ఆషాఢ మాసం కావటంతో భార్య పుట్టింటికి వెళ్లింది. ఈక్రమంలో విషాద ఘటన జరిగింది. మృతుడి భార్య, తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా రోదించారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

'లయన్స్' ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ

పెద్దవంగర, జూలై 19: లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ లక్ష్మీనర్సింహారావు బర్త్‌డే సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. పెద్దవంగర మండలం చిట్యాల ప్రాథమిక పాఠశాలలో లయన్స్ సేవా తరుణి సంస్థ ప్రతినిధులు 200 మంది విద్యార్థులు, తొర్రూరు మండలం అమ్మాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.13వేల విలువైన జామెట్రిక్ బాక్సులు, నోట్‌బుక్స్‌ను అందజేశారు. తమ్మెర లక్ష్మీనర్సింహరావు, సేవా తరుణి ప్రతినిధి మాధవపెద్ది వాణి, ఎఫ్‌డబ్ల్యూసీ జిల్లా కోఆర్డినేటర్ వేలూరి శారద, సేవా తరుణి ప్రతినిధులు శ్రీదేవి, రాధిక, ఉపాధ్యాయులు పి. రమేశ్, వెంకటేశ్వర్‌రావు, హరిసింగ్, లయన్స్ క్లబ్ ప్రతినధులు డాక్టర్ కే.రాజేందర్‌రెడ్డి, నవీన్‌కుమార్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు వెంకట్‌రెడ్డి, వెంకన్న, సరేశ్, శారద, శ్రీదేవి, విశ్వేశ్వరరావు, వీరభద్రారావు, కుమారస్వామి, హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు నాగమల్లయ్య, సారయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **భూక్య చిన్న** తండ్రి : **మంజి, వయస్సు :** 89సం॥లు, **వృత్తి :** ప్రైవేటు ఉద్యోగి, **నివాసం:** ఇ.నెం. 4-34, పిల్లిగుండ్ల తండ, గుండ్రాతిమడుగు, మండలం : కురవి, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయం చుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 8 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: గ్రామపంచాయితి తాట్యతండ, మండలం, మండల పరిషత్తు కురవి, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్ జిల్లా రిజిస్ట్రారు వరంగల్, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి పరిధిలో గల గుండ్రాతిమడుగు రెవిన్యూ గ్రామ పరిధిలోని తాట్యతండ గ్రామములోని గ్రామపంచాయితి డోర్ నెం. 4-74నకు సంబంధించిన ఆర్‌సిసి కప్పు గల గృహ విస్తీర్ణం 552.00 చ॥ఫీట్లు, మరియు రేకుల కప్పు గల గృహ విస్తీర్ణం. 240.00 చ॥ఫీట్లు మరియు దానికి సంబంధించిన మించామలే ఖాళీ స్థల విస్తీర్ణం. 233.33 చ॥గ॥లు, సమము 195.09 చ॥మీ॥లు, **డాక్యుమెంట్ నెం. 6174/2024,** గల ఆస్తికి హద్దులు :**తూర్పు :** రోడ్డు, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** భూక్య బుర్రు గారి గృహము, **దక్షిణము :** భూక్య బజరు గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **ధారావత్ నరేష్** తండ్రి : **జగలీ, వయస్సు :** 48సం॥లు, **వృత్తి :** వ్యవసాయ కూలి, **నివాసం:** ఇ.నెం. 2-490, ధారావత్ తండ, నారాయణపూర్, మండలం : కురవి, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 8 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: గ్రామపంచాయితి నారాయణపూర్, మండలం, మండల పరిషత్తు కురవి, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రారు వరంగల్, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి పరిధిలో గల నారాయణపూర్ గ్రామములోని గ్రామ పంచాయితి డోర్ నెం. 2-49కి సంబంధించిన ఆర్‌సిసి కప్పు గల గృహ విస్తీర్ణం. 700.00 చ॥ఫీట్లు, మరియు దానికి సంబంధించిన మించామలే ఖాళీ స్థల విస్తీర్ణం 175.00 చ॥గ॥లు, సమము 146.32 చ॥మీ॥లు, డాక్యుమెంట్ నెం. 6241/2024, గల ఆస్తికి హద్దులు :**తూర్పు :** దారావత్ మోహన్ గారి గృహము, **పడమర :** దాశ గారి ఇల్లు, **ఉత్తరం :** దారావత్ భాస్కర్ గారి గృహము, **దక్షిణము :** దారావత్ రాందాస్ గారి గృహము & రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, KORRA RAJESHWARI (New Name), previously called KORRA VEDA SRI (Old Name), R/o. H.No. 3-13, Pegadapally Village, Mahamutharam Mandal, Jayashankar Bhupalpally District- 505503, T.S., India. and solemnly declare.

OLD AGE HOME

★ఒంటిగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

లీకవుతున్న పైపులైను

మరమ్మతు కోసం రోడ్డుపై తవ్వి వదిలేసిన గుంతపై పెట్టిన కొబ్బరిమట్ట

కౌసల్యాదేవిపల్లిలో సీసీ రోడ్డుపై నిలిచిన మురుగునీరు

గ్రామ పాలన అస్తవ్యస్తం

- కౌసల్యాదేవీతండాలో 'భగీరథ' లీకేజీలు
- రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరు
- నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

నర్సింహులపేట, జూలై 19 : మండలంలోని కౌసల్యాదేవిపల్లిలో సమస్యలు పేరుకుపోయాయి. డ్రెయినేజీలు లేకపోవడంతో మురుగు నీరంతా రోడ్లపై ప్రవహిస్తోంది. వర్షాలకు సీసీ రోడ్లపై వరద నీరు పారుతోందని ప్రజలు వాపోతున్నారు. రోడ్లపై నడవలేని పరిస్థితి నెలకొందని అంటున్నారు. కార్యదర్శులు గ్రామ పంచాయతీ నిర్వహణ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. స్థానికం గా ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాల్సి ఉండగా, వారు అందుబాటులో లేకపోవడంతో సమస్యలు పేరుకుపోయాయని చెబుతున్నారు. గ్రామంలోని వీధుల్లో మురికినీటి బురద నిలిచి దోమలు పెరిగి రోగాల బారిన పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీలను మరమ్మతు చేసేందుకు సీసీ రోడ్డుపై గుంతలు తవ్వి పూడ్చకుండా వదిలేశారు. వాటిపై కొబ్బరి మట్టలు వేయగా ప్రమాదకరంగా మారాయి. గ్రామానికి తాగునీరు సరఫరా అయ్యే పైపు పగిలింది. పంపింగ్ చేసినప్పుడు తాగునీరు పైకి వచ్చి, పంపింగ్ ఆగినప్పుడు మురుగునీరు పైపులోకి వెళ్లి కలుషితమవుతోందని వాపోతున్నారు. ఎంపీవో సోంలాల్ వివరణ కోరగా గ్రామాన్ని సందర్శించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాని తెలిపారు.

దివ్యాంగురాలికి 'లయన్స్' ఆసరా

- సీడబ్ల్యూసీ సహకారంతో చిల్డ్రన్స్ హోంకు తరలింపు
- గతంలో చైర్ బహూకరించిన క్లబ్ జిల్లా అధ్యక్షుడు

కురవి, జూలై 19: ఓ దివ్యాంగురాలికి లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ శుక్రవారం ఆసరాగా నిలిచింది. చైల్డ్ డెవలప్‌మెంట్ కమిటీ సహకారంతో ఆమెను హైదరాబాద్ మేడ్చల్‌లోని క్రిస్టోజ్ చిల్డ్రన్స్ హోంకు తరలించింది. దివ్యాంగురాలు మర్రి శ్రావణి చిన్నప్పుడే తల్లి మృతి చెందింది. తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆమె దీన పరిస్థితిని కురవికి చెందిన గంగరబోయిన రఘు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి స్పందించి తన బర్త్‌డే సందర్భంగా గతంలో వీల్‌చైర్ బహూకరించి, నిత్యావసర వస్తువులను అందజేశారు. స్థానిక సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం కురవి మండల కేంద్రంలోని ఆమె ఇంటి నుంచి హైదరాబాద్ మేడ్చల్‌లోని క్రిస్టోజ్ చిల్డ్రన్స్ హోంకు తరలించారు. ఆమెకు నిత్యావసర వస్తువులను అందించి ప్రత్యేక వాహనంలో పంపించారు. లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రావుల రవిచందర్‌రెడ్డి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి, సభ్యులు డాక్టర్ డేవిడ్, క్లబ్ సెక్రటరీ చాడా అశోక్‌రెడ్డి, కోశాధికారి అనుమాల సిద్ధార్థ్, క్లబ్ సభ్యులు డాక్టర్ ఆర్.శ్రీనివాస్, నవాబ్, పారుపల్లి రమేశ్, నాయిని రంజిత్, పరకాల రవీందర్‌రెడ్డి, కొండపల్లి కరుణాకర్‌రెడ్డి, రావుల ప్రదీప్‌రెడ్డి, బాల రక్షక్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలు శ్రావణిని బాలిక సదనానికి తరలిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నెల్లికుదురు : ఆలేరులో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రామారావు

ఉత్తమ ఫలితాల కోసం కృషి చేయాలి

డీఈవో రామారావు

నెల్లికుదురు/బయ్యారం, జూలై 19: పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఉపాధ్యాయులకు సూచించారు. నెల్లికుదురు మండలం ఆలేరు జడ్పీ పాఠశాల, బయ్యారం మండలం గంధంపల్లి జడ్పీ పాఠశాలను డీఈవో శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. గంధంపల్లిలో ప్రార్థన తనిఖీకి వెళ్లారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల అటెండెన్స్ రిజిష్టర్‌లు, పాఠశాల నిర్వహణ ఫైళ్లను పరిశీలించారు. విద్యార్థుల గైర్హాజరు వివరాలు హెచ్ఎంలను అడిగి తెలుసుకున్నారు. ఆలేరులో వనమహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. గత ఏడాది కంటే ఈసారి పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యా బోధనపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. రాందాస్, ఏసీజీ శ్రీరాములు, సీఆర్‌పీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

భార్య కాపురానికి రావడంలేదని..

ఉరేసుకుని భర్త ఆత్మహత్య

నర్సింహులపేట, జూలై 19: భార్య కాపురానికి రావడంలేదని మనస్తాపంతో ఉరేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలోని నర్సింహులపేట గ్రామ పంచాయతీ పరిధి పాండ్యాతండాలో శుక్రవారం జరిగింది. ఎస్సై గండ్రాతి సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన గుగులోత్ సుదర్శన్(34) పదేళ్ల క్రితం మంగళితండాకు చెందిన శారదతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సుదర్శన్ నాలుగేళ్లుగా మద్యానికి బానిస కావడంతో కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి. దీంతో భార్య శారద తల్లిగారి ఇంటి వద్ద ఉంటోంది. ఈ క్రమంలో మనస్తాపం చెందిన సుదర్శన్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని మృతిచెందాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

సుదర్శన్ (ఫైల్)

పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

డోర్నకల్/గార్ల, జూలై 19 : పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని డోర్నకల్ ప్రాజెక్టు ఐసీడీఎస్ సూపర్ వైజర్ నీరజారాణి అన్నారు. శుక్రవారం డోర్నకల్ న్యూ నెహ్రూ స్ట్రీట్, ట్రంకు తండా, జయపురం, కిరీటాపురం అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో 'అమ్మమాట – అంగన్‌వాడీ బాట' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండున్నర ఏళ్ల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయులు ఎల్లాబాయి, విజయలక్ష్మి, కళావతి, నిర్మల పాల్గొన్నారు. కాగా, గార్ల అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో 'అమ్మ మాట – అంగన్‌వాడీ బాట'లో భాగంగా కిచెన్ గార్డెన్‌లో కూరగాయల మొక్కలను నాటారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ సంపూర్ణ, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డోర్నకల్: ర్యాలీలో అంగన్‌వాడీ టీచర్లు

శాకంబరీ అలంకరణలో భద్రకాళీ, వీరభద్రుడు

కురవి, జూలై 19: కురవి భద్రకాళీ, వీరభద్రస్వామి ఆషాఢమాసం శుక్రవారం శాకంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పూజారుల కుటుంబసభ్యులు తీరొక్క కూరగాయలతో ఆరు అడుగుల స్వామివారి మూలవిరాట్టును అలంకరించారు. పారుపల్లి నిర్మల, తాటికొండ రేణుక, పెనుగొండ రజిత, భక్తులు పాల్గొన్నారు.



శాకంబరీ అలంకరణలో స్వామివారు, అమ్మవారు

గుంతను పరిశీలిస్తున్న కురవి ఎస్సై గోపి

ఎన్‌హెచ్‌ను పరిశీలించిన పోలీసులు

కురవి, జూలై 19: కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్‌హెచ్ 365–ఏ జాతీయ రహదారిలో ప్రమాదాలు జరిగే స్థలాలను ఎస్సై గోపి శుక్రవారం పరిశీలించారు. గుంతలు ఏర్పడిన ప్రదేశాలను చూశారు. వానకాలం కావడంతో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

ప్లేట్లు, పరీక్ష ప్యాడ్లు అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

దంతాలపల్లి, జూలై 19: మండలంలోని వాల్యతండా పాఠశాలలో తొర్రూర్ లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ తమ్మెర లక్ష్మీనరసింహరావు, చింతల మానస పుట్టినరోజు శుక్రవారం పాఠశాలలో విద్యార్థులకు భోజనం ప్లేట్స్, పరీక్ష ప్యాడ్లు, నోట్ పుస్తకాలు, పలకలు, పెన్నులు అందజేశారు. అనంతరం పాఠశాలలో కేక్ కట్ చేసి పిల్లలకు భోజనం, స్వీట్లు, చాక్లెట్స్ అందజేశారు. పాఠశాల హెచ్ఎం ప్రయాంక, వెంకన్న, యాకయ్య, నగేష్, గుర్రం వెంకన్న పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది పెండింగ్ వేతనాలను చెల్లించాలి

ఎంపీడీవో బాలరాజుకు వినతిపత్రం అందజేస్తున్న జీపీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు

నెల్లికుదురు, జూలై 19: పదమూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపీడీవో బాలరాజుకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ సిబ్బందికి 13నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ వేతనాల కోసం చాలా రోజులుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం నిమ్మకునీరెత్తనట్లుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈనెల 21న ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయాల ఎదుట నిరసనలు, 22న ఆకలి కేకలు పేరుతో భాగంగా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. యూనియన్ నాయకులు బీ.వెంకన్న, యాకయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

కిలోన్నర గంజాయి పట్టివేత

ఇద్దరు నిందితుల అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న టౌన్ సీఐ

మహబూబాబాద్ రూరల్, జూలై 19 : వాహనంలో తరలిస్తున్న కిలోన్నర గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ శుక్రవారం వివరాలు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని వీఆర్ఎన్ గార్డెన్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా పట్టణంలోని హనుమంతుని గడ్డకు చెందిన యువకులు కారపాటి వాసు, ఖరాజ్(బుద్ధు) అనుమానాస్పదంగా కనిపించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. వారి వద్ద ఒక కిలో 443 గ్రాముల గంజాయి ఉండగా సీజ్ చేసినట్లు తెలిపారు. దాని విలువ రూ.36,075 ఉంటుందని పేర్కొన్నారు. సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఎస్సైలు విజయ్‌కుమార్, అరుణ, సిబ్బంది తెలిపారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 19 : బీజేపీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో బీజేపీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయకపోగా ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగసంస్థలను నిర్వీర్యం చేస్తోందన్నారు. విభజన హామీల్లో ఉన్న బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సూర్ణపు సోమయ్య, రాజమౌళి, సీతారాం, శ్రీనివాస్, రాజు, వెంకన్న పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

నెల్లికుదురు, జూలై 19: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో 13ఏళ్లుగా పనిచేసి బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. హెచ్ఎం విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు ఉపేందర్, పుష్పలీల బదిలీ అయిన బొమ్మరాతి సాయిలు, లక్ష్మణ్, చంద్రశేఖర్, శ్రావణీని ఘనంగా సన్మానించారు.

సమస్యలపై పోరాటం

నర్సింహులపేట, జూలై 19: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పీఆర్టీయూ నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎర్ర పూర్ణచందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు చేశారు. నూతనంగా పదోన్నతి, బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులతో కలిసి మాట్లాడారు. ఉపాధ్యాయుల పదోన్నతుల తర్వాత మిగిలిన పదోన్నతులను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ సంఘాల నాయకులు ఉన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ రూరల్/డోర్నకల్/కేసముద్రం/నెల్లికుదురు/దంతాలపల్లి/గార్ల, జూలై 19 : జిల్లాలో గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు కొనసాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 273 లీటర్ల గుడుంబా, 187 కిలోల నల్లబెల్లం, 5,640 లీటర్ల చక్కెర పానకం స్వాధీనం చేసుకొని, 32 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. గుడుంబా వల్ల కలిగే నష్టాలను గ్రామస్తులకు వివరించారు. ఎవరైనా గుడుంబా అమ్మినా తయారు చేసినా వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనంతరం నూతన చట్టాలు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, బాల్య వివాహాలు, లైంగిక దాడులు, అమలు చేసే కఠినశిక్షల గురించి వివరించారు. కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు. డోర్నకల్ మండలం హూన్యతండాలోని గుడుంబా స్థావరాలపై దాడులు చేసి, 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, 5వేల లీటర్లు బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, ఒకరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ ఉపేందర్‌రావు తెలిపారు. దాడుల్లో ఎస్సై తిరుపతి, ఏఎస్సై శ్రీనివాస రావు, కానిస్టేబుల్ సైదులు, వీరస్వామి, కృష్ణ, దేవీ పాల్గొన్నారు. కేసముద్రం మండలం ధన్నసరి శివారు రేకులతండలో దాడిచేసి 15 లీటర్ల గుడుంబా, 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఎస్సై వంశీధర్ తెలిపారు. నెల్లికుదురు మండలం టీక్యాతండా, భీమానాయక్ తండాల్లో దాడులు చేసి 40 లీటర్ల గుడుంబా, 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఎస్సై కే క్రాంతికిరణ్ తెలిపారు. గుడుంబా విక్రయిస్తున్న బానోత్ నంద, గుగులోత్ పాపపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. దంతాలపల్లి మండలం తూర్పుతండా శివారు రేఖ్యతండాలో దాడి చేసి, 200 లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేసి, 10లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, హరిలాల్, జ్యోతిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు. గార్ల మండలం పూమ్యతండాలోని దుగ్గిరాల సరస్వతి ఇంట్లో ఎనిమిది లీటర్ల గుడుంబాను ఉండగా సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు చేస్తున్న పోలీసులు

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, జూలై 19 : రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్ఎస్‌వీఎల్ ఫంక్షన్ హాల్‌లో రిటైర్డ్ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగుల హెల్త్ కార్డుపై అన్ని హాస్పిటళ్లలో ఉచితంగా వైద్యం అందేలా చూస్తామని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక భవనం నిర్మించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని అన్నారు. మైస నాగయ్య, మోహన్, ప్రభాకర్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ నాయకులు

ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలి

డోర్నకల్, జూలై 19: ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలో చేర్చాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో డోర్నకల్ ఎన్టీఆర్ సర్కిల్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. తహసీ